
జహీరాబాద్ టౌన్: క్యాంపు కార్యాలయం వద్ద జాతీయజెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు


న్యాల్‌కల్‌లో...


పటాన్‌చెరు: వ్యవసాయ మార్కెట్ యార్డులో జాతీయ జెండా ఎగురవేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్


పటాచెరు టౌన్: డీఎస్పీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ పురుషోత్తంరెడ్డి, సిబ్బంది

ఘనంగా సమైక్యతా సంబురాలు

జిల్లావ్యాప్తంగా జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయజెండాలను ఆవిష్కరించి సాయుధ పోరాట వీరుల త్యాగాలను కొనియాడారు.


సంగారెడ్డి టౌన్: ఇస్మాయిఖాన్‌పేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


సదాశివపేట పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు


నారాయణఖేడ్: జాతీయ జెండా ఎగురవేస్తున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప


సంగారెడ్డి టౌన్: వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుగౌడ్

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్‌ల పరిధిలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్: మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో బీఆర్ఎస్ నాయకుడు అభిషేక్ షెట్కార్ మట్టిగణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

సదాశివపేట(సంగారెడ్డి): మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని బీఆర్ఎస్ నేత చింతా ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ఆయన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ మున్సిపాలిటీలో..


మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో వివిధ వార్డుల్లో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. పాలకవర్గం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

అన్ని వర్గాలకు ప్రాధాన్యం

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్‌లో ఆదివారం విశ్వకర్మ భవనం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి విగ్రహా ఏర్పాటుకుగాను ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనానజీబ్, రమేష్‌చౌహాన్, విశ్వకర్మ సంఘం సంఘం అధ్యక్షుడు సత్యంచారి, నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతిలో పాల్గొన్నారు. తెలంగాణ జాతీయ సమైఖ్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

రేపు ఖేడ్‌లో మంత్రి హరీశ్‌రావు పర్యటన

మంత్రి హరీశ్‌రావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ఈ నెల 19న మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటించనున్నారని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు.


విశ్వకర్మ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఈ మేరకు ఆదివారం క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులతో సమీక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనానజీబ్, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్ నాయకులు రమేష్ చౌహాన్, అభిషేక్‌షెట్కార్, మాజీద్, గోపాల్‌యాదవ్, నగేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వినూత్న నిరసన

సంగారెడ్డి టౌన్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ఆకులు తింటూ వినూత్నంగా నిరసన తెలిపారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ఘనంగా విశ్వకర్మ జయంతి

జిల్లావ్యాప్తంగా విశ్వకర్మ జయంతిని ఆధివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మ చూపిన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.


జిన్నారం: విశ్వకర్మ జయంతిలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే లక్ష్యం

మునిపల్లి(అందోల్): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. ఆదివారం మునిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్, బీఆఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు వారణాసీ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరం

జహీరాబాద్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అగర్వాల్ సేవాదళ్, డీఆర్‌యూసీసీ సభ్యుడు షేక్ ఫరీద్, బద్రి విశాల్ పన్నాలాల్ ట్రస్టు సభ్యులు సుధీర్‌గుప్తా, ప్రదీప్ అగర్వాల్, రతన్‌గుప్తా, కై లాష్, చందర్, నిఖిల్‌రాణాతరియా, మాజీ కౌన్సిలర్లు అబ్దుల్లా, జహంగీర్, మోతిరాం, రాములునేత, యూనూస్, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, యాకూబ్, విజయ్ రాథోడ్ పాల్గొన్నారు.

'ఖేడ్'లో స్వచ్ఛ వారియర్స్ ప్రదర్శన


ప్రతిజ్ఞ చేస్తున్న స్వచ్ఛ వారియర్స్

నారాయణఖేడ్: స్వచ్ఛత లీగ్.. స్వచ్ఛతకి హాయ్ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్వచ్ఛవారియర్స్ అయిన మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం అధికారులు, కార్మికులు మున్సిపల్ కార్యాయం నుంచి రాజీవ్‌చౌక్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ అధికారి శ్రీనివాస్, వారియర్స్ బ్రాడ్ అంబాసిడర్లు డాక్టర్లు రాజేశ్వర్, రాహుల్ చౌహాన్ పాల్గొన్నారు.

'బడుగు వర్గాలకు అధికారం దక్కాలి'


మాట్లాడుతున్న విశారదన్ మహారాజ్

జహీరాబాద్: జనాభాలో మెజార్టీ వర్గాలుగా ఉన్న బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో ఆ పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో 90శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత లభించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలకు అగ్రకులాలకు చెందినవారే నాయకత్వం వహిస్తున్నారన్నారు. టికెట్ల కేటాయింపుల్లోనూ అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి మెజార్టీ వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ మహరాజ్, జహీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి మహేందర్ మహరాజ్, నాయకులు సంగయ్య, హనోక్, మహిపాల్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.